# విద్యార్థులు పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలి



మెటిపల్లి: పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న జాయింట్ డైరెక్టర్ రాజేందర్‌సింగ్

కోరుట్ల, మార్చి 16: విద్యార్థులు భవిష్యత్ పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని హైదరాబాద్ కమిషనర్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ రాజేందర్ సింగ్ పేర్కొన్నారు. పట్టణ శివారు ఏస్కోనిగుట్ట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆయన బుధవారం తనిఖీ చేశారు. కళాశాలలో ఏర్పాటు చేసిన శాతవాహన విశ్వవిద్యాలయ డిగ్రీ పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. కళాశాలలో ఉన్న వివిధ విభాగాలను పరిశీలించి సమస్యలపై ఆరా తీశారు. డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు జిజ్ఞాస, యువ తరంగం కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని, ఉద్యోగ పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. పోటీ పరీక్షల్లో రాణించేందుకు విద్యార్థులకు అధ్యాపకులు మార్గదర్శనం చేయాలని కోరారు. ఇక్కడ కళాశాల ప్రిన్సిపాల్ నీలి వాసవి, అధ్యాపకులు నరేశ్, నీరజ, నాగరాజు, శ్రీనివాస్, రాజశేఖర్, విజేత, సుశీల, సుఖప్రద, హుమేరా సుల్తానా, తలాత్‌ఫాతిమా, రోకియా, నహీద్, వసీం బేగమ్, మమత, ప్రతిమ, ప్రమోద్, శ్రీకాంత్ ఉన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల తనిఖీ

మెట్‌పల్లి, మార్చి 16: కళాశాల విద్యాశాఖ రాష్ట్ర సంయుక్త సంచాలకుడు డాక్టర్ రాజేందర్‌సింగ్ బుధవారం మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో ఉపన్యాసకుల హాజరు, రికార్డులను పరిశీలించారు. విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేటట్లు ఉపన్యాసకులు కృషి చేయాలని సూచించారు. కళాశాలలో జరుగుతున్న మూడో సెమిస్టర్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.చంద్రశేఖర్, ఉపన్యాసకులు రాజేందర్, మనోజ్‌కుమార్, వెంకయ్య, గట్టయ్య, అన్వేష్, సతీశ్ పాల్గొన్నారు.